తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

Published From: Medchal-Malkajgiri సంపుటి: 5 సంచిక: 91 పేజీలు : 08 బుధవారం 25-3- 2026 వెల: 3 రూ/.

## హైదరాబాద్‌లో భారీ వర్షం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## ఇక సెలవు..

### ఈ జన్మకు ఇంతే

#### తుది శ్వాస విడిచిన హరీశ్ రాణా



**ఘాజియాబాద్** హరీశ్ రాణా మంగళవారం తుదిశ్వాస విడిచారు. ప్రమాదవశాత్తు గాయపడి 13 ఏళ్ల క్రితం కోమాలోకి వెళ్లిపోయిన ఘజియాబాద్‌కు చెందిన హరీశ్ రాణా మృతి చెందినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే హరీశ్ తల్లిదండ్రులు కారుణ్య మరణం కోసం కోరగా, సుప్రీంకోర్టు రెండు వారాల కిందట ఆమోదం తెలిపింది. దీనితో ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు అతడికి చికిత్స నిలిపివేశారు. హరీశ్ రాణా పంజాబ్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో 2013 ఆగస్టు 20న హాస్టల్ భవనం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయం కావడంతో కోమాలోకి వెళ్లిపోయాడు. ఎన్ని

2లో..

## ఇరాన్‌వార్‌తో

# మనకు కష్టాలే

### - సిద్ధంగా ఉండాలన్న మోడీ



**న్యూఢిల్లీ** ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ మొదలుపెట్టిన దాడులు, వాటికి ప్రతీకారంగా ఆ దేశం చేస్తున్న ప్రతిదాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం రాజ్యసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు భారత్ కు ఆందోళనకరమేనని ఆయన తేల్చేశారు. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు ప్రపంచ దేశాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కోవిడ్ ఎదుర్కొన్న తరహాలో పశ్చిమాసియా సంక్షోభాన్ని కూడా భారత్ అధిగమిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. పశ్చిమాసియా పరిస్థితిని పరిష్కరించేందుకు చర్చలు జరపాలని భారత్ సూచించిందన్నారు. మానవత్వంలో ఏ ప్రాణనష్టాన్ని సమర్థించలేమన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి 3.75 లక్షల మందికి పైగా భారత్‌కు తిరిగి వచ్చారని గుర్తుచేశారు. ఒక్క ఇరాన్ నుంచే 1000 మంది తిరిగి వచ్చారని, వీరిలో ఎక్కువ మంది వైద్య విద్యార్థులే అన్నారు. భారతీయుల భద్రతకు అన్ని దేశాలు

2లో..



## ఆరువేల పెన్షన్ హామీ

# ఏమయ్యింది

### - దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా
### - ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్సన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో

2లో..

## హైదరాబాద్‌లో మూతపడుతున్న

# పెట్రోల్ బంక్‌లు

### - నో స్టాక్ బోర్డుల దర్శనం




**హైదరాబాద్** ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు కొరత ఏర్పడుతోంది. ప్రపంచ దేశాలకు కీలక చమురు రవాణా మార్గంగా ఉన్న హర్మూజ్ జలసంధి గుండా చమురు నౌకలను వెళ్లకుండా ఇరాన్ అడ్డుకోవడంతో ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతోంది ఇలాంటి పరిస్థితుల్లో మన దేశంలో కూడా చమురు కొరత ఏర్పడనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో ఇటీవల పెట్రోల్ బంకులు మూతపడుతుండటంతో మిగిలిన పెట్రోల్ బంకుల వద్దకు జనం భారీగా చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలోని చాలా పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, సీఎన్‌జీ గ్యాస్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో పెట్రోల్ బంకుల ముందు వాహన దారులు కిలోమీటర్ల మేర పడిగాపులు కాస్తున్నారు. పాతబస్తీలోని సీఎన్‌జీ ఫిల్లింగ్ సెంటర్ వద్ద ఆటో డ్రైవర్లు భారీగా ఎదురుచూపులు చూస్తున్నారు. పాతబస్తీతోపాటు బహదూర్‌పురా, అంబర్‌పేట్, తాడ్‌బండ్, హస్సన్ నగర్ ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి.మరోవైపు హైదరాబాద్‌లోని మిగిలిన పలు పెట్రోల్ బంకుల వద్ద తెల్లవారుజాము నుంచే

2లో..

## కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి

## రావాలంటే నా సేవలు అవసరం

### - మంత్రి పదవిపై రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి.. మంత్రి పదవి కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. పదే పదే తనకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. తాను ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయంలో తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇస్తారని హామీ ఇచ్చారని తరచూ పేర్కొంటూనే ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా ఇంకా తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడంపై బహిరంగంగానే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మరోసారి మంత్రి పదవిపై స్పందించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాను మంత్రి పదవి కోసం పరితపించడం లేదని పేర్కొన్నారు.

2లో..

## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

### - కొనుగోలుదారు అఫిడవిట్ ఇస్తే సరిపోతుంది
### - దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76
### - శాసన మండలిలో మాత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్:** రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్ఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను పొందుపరచడంవల్ల

2లో..

## ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని

# చులకనగా చూడకండి

### బడ్జెట్‌లో ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందన్న భట్టి



**హైదరాబాద్** ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడవద్దని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క విజ్ఞప్తి చేశారు. బడ్జెట్‌లో తాము ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడం పట్ల కూడా ప్రతిపక్షం ఓర్వలేకపోతోందని విమర్శించారు. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబ పెద్ద మరణిస్తే ఆర్థిక సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో బీమా సౌకర్యం కల్పించామని వెల్లడించారు. సంక్షేమ పథకాల గురించి వివరిస్తుంటే బీఆర్ఎస్ వారికి వినడానికి కూడా సమయం లేనట్లుగా ఉందని విమర్శించారు. తాను డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశపెడుతుంటే ప్రతులు చించి సభ నుంచి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మేం చెప్పింది వినాలి లేదంటే వెళ్లిపోతామన్నట్లుగా బీఆర్ఎస్ సభ్యుల తీరు ఉందని మండిపడ్డారు.ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. నాడు రైతు బంధు పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల పథకంగా మార్చుకుందని ఆరోపించారు. 2018లో ప్రజలు ఓట్లు వేయడానికి వరుసలో నిలబడిన సమయంలో రైతు

2లో..

## తెలంగాణలో భారీగా పెరగనున్న

# నియోజకవర్గాలు

### - 26 లోక్‌సభ, 179 అసెంబ్లీ స్థానాలకు పెంపు



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరిగే అవకాశం ఉందంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాజ్యసభ స్థానాల సంఖ్య పెరగడంతోపాటు ఏపీలో అసెంబ్లీ నియోజకవర్గాల పెంపుపై కూడా త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం ఉంది అని తెలుస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసినట్లు తెలుస్తోంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ బిల్లు పాసైతే తెలంగాణలో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 కాగా ఆ సంఖ్య 179కి పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలో అసెంబ్లీ స్థానాల సంఖ్య 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని ప్రస్తుత అసెంబ్లీ స్థానాల సంఖ్య కంటే 50 శాతం పెంచాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ స్థానాలతోపాటు పార్లమెంట్ స్థానాలను కూడా పెంచాలనే యోచనలో కేంద్రం ఉందని తెలుస్తోంది.

2లో..

## తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ కొత్త రూల్స్

### - ఇక 3 దశల విధానం, ఎల్ఎల్ఆర్ ముందు ఎగ్జామ్



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీ ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న ఎల్ఎల్ఆర్, పర్మనెంట్ డ్రైవింగ్ టెస్ట్ అనే రెండంచెల విధానానికి అదనంగా, రాష్ట్ర రవాణా శాఖ ఇకపై ఆన్‌లైన్ రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ మాడ్యూల్ టెస్ట్ తప్పనిసరి చేయనుంది. ఏప్రిల్ మొదటి వారం నుండి అమలులోకి రానుందని తెలుస్తోంది. తెలంగాణలో ప్రతి ఏడాది సుమారు 7,500 మంది రహదారి ప్రమాదాల్లో చనిపోతుండగా వేలాది మంది గాయాల పాలవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రవాణా శాఖ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నూతన డ్రైవింగ్ లైసెన్స్ విధానంపై కసరత్తు చేసింది. ఇది అమల్లోకి వస్తే రహదారి

2లో..

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

# జూపల్లి భాస్కరరావు





కల్వకుర్తి, మార్చ్ 24(అక్షరగళం): కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన గొల్ల రమేష్ సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు జూపల్లి భాస్కరరావు మంగళవారం ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా జూపల్లి భాస్కరరావు యువసేన సభ్యులు చెరుకూరు సర్పంచ్ శ్రీనివాసులు భీమయ్య ద్వారా బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి అండగా నిలుస్తానని జూపల్లి భాస్కరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు భీమయ్య నాకినమోని రాములు యాదవ్ భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

### - గోలి శ్రీనివాస్ రెడ్డి.



**కల్వకుర్తి మార్చ్ 24( అక్షర గళం )** శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొల్ల రమేష్ కుటుంబాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. రమేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



రోడ్డు ప్రమాదంలో కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వెల్దండ మండల చెరుకూరు గ్రామానికి చెందిన రమేష్ సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృతిచెందడం విషాదకరమని కుటుంబానికి తీవ్ర దిగ్భ్రాంతిని మిగిలించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పిస్తూ తక్షణ ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసి రమేష్ పిల్లల చదువులకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## బీమా సొమ్ము కోసం ఘాతుకం

**వికారాబాద్** పరిగి మండలం రూఫ్ సింగ్ తాండాలో దారుణం జరిగింది. సర్పంచ్ భర్త హన్మంతు మొదటి భార్య కుమారుడు అనార్ సింగ్ ఆస్థి పంపకం రైతు బీమ డబ్బుల కోసం దారుణానికి ఒడిగట్టాడు. అనార్ సింగ్ తల్లి సంవత్సరం క్రితం మృతి చెందింది. తల్లి మృతి తో వచ్చిన రైతు బీమా డబ్బుల విషయంలో తండ్రితో అనార్ సింగ్ గొడవ పడ్డాడు. రైతు బీమా డబ్బులు మొదటి భార్య కొడుకు అనార్ సింగ్ కు ఇవ్వనని తండ్రి హన్మంతు నిరకాకరించాడు. హన్మంతు రెండవ భార్య సర్పంచ్. సర్పంచ్ రమణి బాయ్ కుటుంబం పై అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించాడు మొదటి భార్య కొడుకు అనార్ సింగ్. పరిస్థితి విషమం ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. పోలీసుల అదుపులో నిందితుడు అనార్ సింగ్.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సర్పంచ్ రమణి బాయ్ ,భర్త హన్మంతు, కొడుకులు వెంకటేష్ ,శివ ల పరిస్థితి విషయంగా వుంది.....

## దండం పెడుతున్నా..స్పెషల్ ఫండ్ ఇవ్వండి

**మేడ్చల్** జవహర్నగర్ ప్రాంతంలో చెత్త ఎక్కువ వేస్తున్నారని కేటీఆర్ రూ.500 వందల కోట్లు ఇచ్చి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్ను ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ ప్రాంతాన్ని చెత్తకుండిలా తయారుచేసారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మంగళవారం నాడు శాసనసభలో మాట్లాడుతూ . నా మీద పగ ప్రజల మీద చూపెట్టకండి, మోరీలు లేవు, డ్రైనేజీలు లేవు, రోడ్లు లేవు, కరెంటు స్తంబాలు లేవు దాన్ని తీసుకోనిపోయి జీహెచ్ఎంసీలో కలిపారు. మీకు దండం పెడుతున్న దయచేసి స్పెషల్ ఫండ్ ఇచ్చి పేద ప్రజలను రోగాల భారీనుండి కాపాడండని కోరారు.

## కొలువుదీరిన అయ్యప్ప స్వామి

### - మణికంఠుని దివ్య ధామం



**కోహెడ** సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామంలో భక్తితో అడుగువేసి ముక్తిని పొందే మార్గం మన అయ్యప్ప స్వామి ఆలయం.మాలాధారుల దీక్ష, ప్రముఖుల ప్రోత్సాహం, గ్రామస్తుల కృషితోకోహెడ గ్రామంలో వెలిసిన ఆ శబరీశుని మందిరం భక్తకోటికి ఆధ్యాత్మిక నిలయం.ధర్మశాస్తా దీవెనలు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూలక్ష్యం గొప్పదైతే దైవమే తోడై వస్తారు.మాలాధారుల సంకల్పం నెరవేరిన వేళ, కోహెడ మంగళ నామాలతో మారుమ్రోగుతున్న వేళఆలయ నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ స్వామి వారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షిస్తూస్వామియే శరణం అయ్యప్ప.కోహెడ గ్రామ చరిత్రలో ఒక మధుర ఘట్టం..అందరి సహకారంతో, నిష్టతో నిర్మితమైన శ్రీ అయ్యప్ప స్వామి వారి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కనుల పండుగగా జరిగింది.

### కల్వకుర్తి బస్టాండులో ప్రయాణికుల

## దాహార్తి తీరుస్తున్న అంబలి కేంద్రం




**కల్వకుర్తి మార్చి 24 (అక్షర గళం)** ఆర్టిసి బస్ స్టేషన్లులో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రం, చలివేంద్రం ప్రయాణికులకు ఆసరాగా నిలుస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అందరికీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు టిఆర్ఎస్ నాయకులు దారమోని గణేశ్ కొనియాడారు.

### గ్యాస్ సరఫరాలోనిబంధనలు

## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్** ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి గ్యాస్ సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.సీతారాంపూర్ లోని నిర్మల భారత్ గ్యాస్ ఏజెన్సీ గోదాములో మంగళవారం ఆకస్మిక చేశారు. గృహ వినియోగదారుల, వాణిజ్య పరమైన సిలిండర్ల బుకింగ్, స్టాక్ నిల్వలు, రోజు వారీ సరఫరా తదితర వివరాలు ఆరా తీశారు. రిజిస్టర్లు తనిఖీ చేశారు ఆస్పత్రులకు సరఫరా అవుతున్న సిలిండర్లు, వాణిజ్యప్రమైన, గృహ అవసరాల సిలిండర్ల సరఫరా వివరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్యాస్ సరఫరా చేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినా, అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. స్టాక్ నిలువలు, బుకింగ్ సంఖ్య తదితర వివరాలను ఎప్పటికప్పుడు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి తెలియజేయాలని డీలర్లకు సూచించారు.కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు ఉన్నారు.

# ఇక సెలవు..

ఆసుపత్రుల్లో చికిత్స చేయించినా ఫలితం లేకుండా పోయింది. కుమారుడి చికిత్స కోసం ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. ఈ క్రమంలో కారుణ్య మరణానికి అనుమతించాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఇరాన్‌వార్‌తో మనకు కష్టాలే

హామీ ఇచ్చాయని, అయినప్పటికీ, కొందరు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. గత దశాబ్ద కాలంలో ఇలాంటి సంక్షోభాల కోసం భారతదేశం తన ముడి చమురు,పెట్రోల్ , డీజిల్ నిల్వలను విస్తరించుకుందని ప్రధాని మోదీ తెలిపారు. నిరంతరాయ సరఫరాను సులభతరం చేయడానికి భారత్ వద్ద పుష్కలమైన ముడి చమురు నిల్వలు ఉన్నాయని ప్రధాని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక నౌకలు హార్ముజ్ జలసంధిలో చిక్కుకుపోయాయని, వాటిలో పెద్ద సంఖ్యలో భారతీయ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇది భారతదేశానికి కూడా ఒక ప్రధాన ఆందోళన అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో రాజ్యసభ నుంచి శాంతి సంప్రదింపుల కోసం ఒక ఐక్య స్వరం యావత్ ప్రపంచానికి వినిపించడం అవసరమన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, తాను పశ్చిమ ఆసియాలోని చాలా దేశాల అధినేతలతో రెండు విడతలుగా ఫోన్ సంభాషణలు జరిపినట్లు చెప్పారు. తాము అన్ని గల్ఫ్ దేశాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, అలాగే ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాతో కూడా టచ్‌లో ఉన్నామని తెలిపారు.

## ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది

బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం. తప్పకుండా దాన్ని కూడా విజయవంతం చేయాల్సిందిగా దివ్యాంగ సోదరులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉపేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని, దశలవారీగా మార్పులు చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ ను తెస్తామని తెలిపారు.

## తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ కొత్త రూల్స్

క్రమశిక్షణ పెరిగి ప్రాణనష్టం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధానం ప్రకారం, లెర్నర్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకునే ముందే అభ్యర్థులు రహదారి భద్రతపై అవగాహన పరీక్షను పూర్తి చేయాలి. ఇందుకోసం రవాణా శాఖ 6 ప్రత్యేక మాడ్యూళ్లను తయారుచేసింది. ఒక్కో మాడ్యూల్ 30 నిమిషాల చొప్పున మొత్తం 3 గంటల పాటు సాగే ఈ ట్రైనింగ్, ఎగ్జామ్‌ను అభ్యర్థులు ఇంటి నుంచే పూర్తి చేయవచ్చు. కెమెరా ఉన్న కంప్యూటర్, ల్యాప్‌టాప్ ద్వారా ఈ మాడ్యూల్ పూర్తి చేయవచ్చు. ఈ పరీక్షలో క్వాలిఫై అయి పొందే సర్టిఫికేట్ నంబర్ ఉంటేనే ఎల్‌ఎల్‌ఆర్ దరఖాస్తుకు మీరు అర్హులు అవుతారు. రెండో దశలో లెర్నర్ లైసెన్స్ కోసం పరివాహన్ వెబ్‌సైట్ లేదా లేదా తెలంగాణ రవాణా శాఖ వెబ్‌సైట్‌లో ఫారం 1, 1ఏ (మెడికల్ సర్టిఫికేట్)తో ఫిల్ చేయాలి. నిర్వహించే ఆన్ లైన్ ఎగ్జామ్ పాస్ అయితే లెర్నింగ్ లైసెన్స్ జారీ చేస్తారు. మూడో దశలో పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఎల్‌ఎల్‌ఆర్ వచ్చిన 30 రోజుల తరువాత నుంచి 6 నెలల్లోపు పర్మినెంట్ లైసెన్స్ కోసం స్లాట్ బుక్ చేసి ఆర్టీవో ఆఫీసుకు వెళ్లి అధికారులు నిర్వహించే డ్రైవింగ్ టెస్టుకు హాజరుకావాలని అధికారులు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ (డిఎల్) పొందడానికి ఇప్పుడు 3 దశల ప్రక్రియ పూర్తి చేయాలి. ఏప్రిల్ 2026 నుండి ఈ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలి.

### తెలంగాణలో భారీగా పెరగనున్న

# నియోజకవర్గాలు

ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సోమవారం సాయంత్రం ఎన్డీయే సమావేశంలో భాగస్వామ్య పక్షాలకు కేంద్రం సూచనప్రాయంగా తెలియజేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖమంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ల నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. కాంగ్రెసేతర విపక్షాలతోనూ విడిగా భేటీ నిర్వహించినట్లు సమాచారం. త్వరలోనే కాంగ్రెస్ పార్టీతోనూ ఈ సీట్ల పెంపు అంశంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నియోజకవర్గాల సంఖ్య పెంపు కంటే ముందే మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తీసుకురాబోతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.రాష్ట్ర విభజన సమయంలోనే నియోజకవర్గాల పునర్విభజన అంశం చర్చకు వచ్చినప్పటికీ, ఇప్పటివరకు అమలుకాలేదు. తాజా పరిణామాలతో ఈ అంశం మళ్లీ రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రస్తావన వచ్చింది కానీ ఇప్పటి వరకు దాని ప్రస్తావన రాలేదు. అయితే త్వరలోనే ఈ అంశానికి సంబంధించి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని 2029 నాటికి కొత్త నియోజకవర్గాలు ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

పునర్విభజన చట్టంలోని హామీల మేరకు అసెంబ్లీ స్థానాల పెంపు జరిగే అవకాశం ఉంది అని తెలుస్తోంది. తెలంగాణలో ప్రస్తుతం 119 శాసనసభ నియోజకవర్గాలు ఉండగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే కొత్తగా 50 శాతం స్థానాలు పెరిగే అవకాశం ఉంది. అంటే 60 అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. వీటితో కలుపుకుంటే ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య 179కు చేరుకోనుంది. వీటిలో 60 అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్‌డ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో కొత్తగా 9 లోక్‌సభ స్థానాలు ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో ఏపీలోక్ సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26కి పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఈ పార్లమెంట్ స్థానాల్లో 9 స్థానాలు మహిళలకు కేటాయించే అవకాశం ఉంది.

## ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి

బంధు నిధులు జమ చేశారని ఆరోపించారు. కానీ తాము రైతు భరోసా నిధులు విడుదల చేసింది ఎన్నికల కోసం కాదని పేర్కొన్నారు. ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు ఉచిత కరెంట్ పేటెంట్ హక్కు కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. తమ ప్రభుత్వం రాగానే ఒకేసారి రైతు రుణమాఫీ చేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా చేయాలని పెట్టుకున్నామని మల్లు భట్టివిక్రమార్క తెలిపారు.



తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
తెలంగాణ రౌండప్
బుధవారం - 25 మార్చి 2026 - పేజీలు

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్
- రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం




**అక్షర గళం, శేరిలింగంపల్లి :** రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలియచేసారు. రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మొదటి విడతలో భాగంగా ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉన్న 70 లక్షల రైతుల ఖాతాల్లో రూ. 3,590 కోట్ల నగదు జమ కానుందని అన్నారు. మూడు విడతల్లో రైతు భరోసా నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించ్చిందని తెలియచేసారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ నాయక్ నగర్‌లో విద్యుత్ సమస్యలపై
# స్పందించిన ఉన్నతాధికారులు



**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్ఆర్ నాయక్ నగర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ఆదేశాలతో ఎస్ఆర్ నాయక్ నగర్ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి అందించిన వినతి పత్రం మేరకు విద్యుత్ శాఖ అధికారులు కదిలారు ఇటీవల ఎస్ఆర్ నాయక్ నగర్ , పరిసర కాలనీల్లో పవర్ సరఫరా అంతరాయం, మెయింటెనెన్స్ లోపాలపై బీఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ ఆలూరి వెంకట శేషాచారి ఎమ్మెల్యేను కలవగా, ఆయన జీడిమెట్ల ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులు తో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.దీంతో ఎస్ఈ కరుణాకర్ బాబు, డీఈ శ్రీనివాసులు, ఏడీఈ వీరేశం, స్థానిక ఏఈ కృష్ణ తదితర సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించారు. త్వరితగతిన పరిష్కారం అందిస్తామని హామీ ఇస్తూ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులకు కాలనీవాసుల తరఫున ఆలూరి వెంకట శేషాచారి, గుబ్బల లక్ష్మీనారాయణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పీవీ భాస్కర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, సింహాచలం, నాగలక్ష్మి, కృష్ణ కిషోర్, సోమేశ్వరరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి
# సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసా

- నిజాం పేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్




**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసానిస్తుందని నిజాం పేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప కు చెందిన కుం వావిలాల పూర్ణిమ కు రూ.6 లక్షలు, తో పాటు ప్రగతినగర్ కు చెందిన రోళ్ళకంటి రాజు రూ. 2 లక్షల ఎల్ఓసీ పత్రాలను ఆయనతో పాటు పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నాయకులు పరుష సత్యనారాయణ యాదవ్ ల చేతుల మీదుగా ఎల్వోసి పత్రాలను అందజేశారు.

## తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కేటాయింపు కోసం స్థలం పరిశీలన



అక్షర గళం, మేడ్చల్ ప్రతినిధి : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలోని సర్వే నంబర్ 608 లో గల స్థలాన్ని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కేటాయింపు కోసం మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలను మేడ్చల్ ఎమ్మార్వో అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్, ఆర్ఐ కుమార్ పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్







**అక్షర గళం, కుత్బుల్లాపూర్ :** యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్ సూచించారు. మంగళవారం జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ హాజరై మాట్లాడారు. తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని, చిన్ననాటి నుంచే వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు."దీపం కాలుతుందని తెలిసి ఎవరూ తాకరు... అదే విధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోకూడదని సూచించారు. సమాజంలో నకిలీ వస్తువులు ఎలా అందుబాటులో ఉన్నాయో, అదే విధంగా మత్తు పదార్థాలు కూడా సులభంగా లభిస్తున్నాయని తెలిపారు. అయితే వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. బాలికలు ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తెలిసినవారైనా, తెలియని వారైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సీఐ వెంకటేష్ విద్యార్థులకు హితవు పలికారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించి, ఎవరైనా ప్రమాదంలో ఉంటే వారికి సహాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విలేఖరిని పరామర్శించిన
# బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మార్చి 24 (అక్షర గళం)** కల్వకుర్తి పట్టణానికి చెందిన మన తెలంగాణ విలేకరి కృష్ణయ్య గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇటీవల ఇంటికి రాగా విషయం తెలుసుకుని వారిని ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి కోడెల గణేష్ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి దామోదర్ గౌడ్ వెంకట్ రెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు

## బివిజిరామ్ జీ పథకాన్ని
# రద్దు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.ఆంజనేయులు.



**కల్వకుర్తి, మార్చ్ 24(అక్షరగళం):** వామపక్షాల పోరాట ఫలితంగా సాధించు కున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి ?200 రోజులు పనులు కల్పించాలని, రోజుకూలి 600 కు పెంచాలని కోరుతూ,కొత్తగా తేచ్చిన బివిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎంపీడీవో వెంకటరాములకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు సి.ఆంజనేయులు సిపిఎం నాయకులు సత్యనారాయణ జగన్ వెంకటేష్ కృష్ణయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి హైదరాబాద్ రోడ్డును వరుసల రోడ్డుగా మార్చాలని అసెంబ్లీలో డిమాండ్. కల్వకుర్తి ఎమ్మెల్యే



కల్వకుర్తి మార్చి 24 (అక్షర గళం) కల్వకుర్తి (అక్షర గళం) మార్చి 24 హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ అధికమై ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, తుక్కుగూడ నుంచి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారిగా నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్, శ్రీశైలం, తిరుపతి రహదారి నిర్మాణం కొనసాగుతున్నందున వాహనాల రద్దీ అధికమైందని గుర్తు చేశారు. అలాగే కుట్ర గేటు నుంచి కలవకూడదు వరకు కూడా ఆన్లైన్లో రోడ్డుతో పాటు సెంటర్ లైటింగ్ పుట్టపర్తి ఏరియాను నిర్మించాలని ఆయన కోరారు.

## పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ



**కల్వకుర్తి (అక్షర గళం) 24** నాగర్ కర్నూల్ పట్టణంలోని దేశిటికాల ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిఇఓ రమేష్ కుమార్ విద్యార్థులతో మాట్లాడి వారి చదువుల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# క్షయ రహిత సమాజమే లక్ష్యం..

- ఉచిత వైద్య పరీక్షలు, మందులను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చక్రపాణి. పిలుపు..



**రేణిగుంట** రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో రేణిగుంటలోని ఒడ్డిమిట్టలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ చక్రపాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదీన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం జరుపుకుంటామని, వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడం, వ్యాధిని నిర్మూలించడం మరియు సరైన చికిత్స గురించి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే, క్షయ వ్యాధికి ఉచితంగా, పూర్తిగా నయం చేయగల చికిత్స అందుబాటులో ఉందని, లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్షయ వ్యాధి అనేది సూక్ష్మజీవుల వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది, కానీ శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు. క్షయ వ్యాధి గాలి ద్వారా, తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు వ్యాపిస్తుంది. కానీ దీనికి భయపడాల్సిన అవసరం లేదు.?వ్యాధి సోకిన వ్యక్తి ఇతరులకు వ్యాప్తి చెందకుండా ముఖానికి అడ్డుగా వస్త్రాన్ని ధరించాలి. మన దేశంలో, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు మందులను అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, జిల్లా ప్రాజెక్టు నిర్వహణ అధికారి మునిసుబ్బరామిరెడ్డి, పర్యవేక్షకులు కామరాజు, శివ శంకర్, బాబు, నాగరాజు, క్షయ వ్యాధి పర్యవేక్షకురాలు సుమశ్రీ, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్** కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ. ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేల 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు.జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్త ప్రాణ కోటికి నీరు ప్రాణదారం

- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్

**వనపర్తి** .అంతర్జాతీయ నీటి దినోత్సవం మార్చి 22.ను పురస్కరించుకొని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దండ మండలంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ నుండి రైతు వేదిక వరకు విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అందరూ కలిసి నినాదాలు, ప్లకార్డ్స్ పట్టుకొని, ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి మాట్లాడుతూ నేటి ప్రాముఖ్యత, దాని సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న ప్రపంచ జల దినోత్సవం గా నిర్వహిస్తారు. ప్రపంచవ్యాప్తంగా నీటికి సంబంధించిన సమస్యలను గుర్తించడంతో పాటు నీరు, పారిశుద్ధ్య సంక్షోభాన్ని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టడం ఈరోజు ముఖ్య ఉద్దేశం. భూగర్భ జలాలను పెంచుకోవడానికి మన వంతు కృషి చేయాలి


అడవుల్ని పెంచడం,నదుల అనుసంధానం ద్వారా ఆనకట్టల నిర్మాణం,చెరువులు కాపాడుకోవడం, కాలుష్యాన్ని తగ్గించడం లాంటి చర్యలు భూగర్భ జలాల పతనాన్ని కొంతమేర ఆపుతాయి. భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత అని చెప్పడం జరిగింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ సమస్త ప్రాణం కోటికి నీరు ప్రాణాధారం. ప్రకృతిలో లభించే అతి ముఖ్యమైన సహజ వనరులలో ఇది ఒకటి. మానవ ఆరోగ్యం, వ్యవసాయం ,పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతౌల్యానికి ఇది అత్యంత ఆవశ్యకం. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న నీటి కొరత,కాలుష్యం, దుర్వినియోగం లాంటివి భూమి స్థిరత్వానికి తీవ్రముప్పును కలిగిస్తున్నాయి అని పేర్కొనడం జరిగింది.వెల్దండ గ్రామ సర్పంచ్ ఎం.యాదమ్మ మాట్లాడుతూ మనభూమి మీద మూడు వంతులు నీరు ఉన్న, అందులో 97% సముద్రపు ఉప్పు నీరే. మిగతా మూడు శాతం మాత్రమే మంచినీరు. నీటి పారుదల శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో ఇంకుడు గుంతలు, చిన్నపాటి చెరువులు నిర్మించుకోవాలి వాలుకు అడ్డంగా కాంటూర్ కందకాలు తవ్వి నీటిని భూమిలోకి ఇంకేటట్లు చేసుకోవాలి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన చేయించి భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత కాబట్టి అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భూగర్భ జలాల గురించి విద్యార్థులు డ్రాయింగ్ ఉపన్యాసం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, మెమోరాండాలు అందించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను, అతిథులను రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, జిల్లా అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీ,గ్రామ వార్డు మెంబర్లు, అధికారులు, హెల్త్ ఆఫీసర్, ఆర్డీఎస్ సిబ్బంది శ్రీలక్ష్మి,అరుణ, ఎడ్విన్, తోట కన్నన్ కుమార్, బి రమేష్, అనకొండ రాజశేఖర్, ముబిన్, స్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- మార్చి 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం- ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం- టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం



**బద్వేలు** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.అటు తర్వాత జేఈవో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు



ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు

# ఈవీ వాహనాలకు ప్రోత్సహాలు

**హైదరాబాద్** ప్రభుత్వ ఉద్యోగులకు ఈవి వాహనాలను ప్రోత్సహించడంలో భాగంగా సెక్రటేరియట్ ముందు ఈవీ వాహనాలను సిఎస్ రామకృష్ణ రావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉద్యోగ సంఘాల నేతలు పరిశీలించారు. రాష్ట్రంలో ఈవీ పాలసీ లో భాగంగా ఈవీ వాహనాలను ప్రోత్సహించడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలతో సిఎస్ రామకృష్ణ రావు ఈవీ వాహనాన్ని తీసుకున్నారు.సిఎస్ రామకృష్ణ రావు, డీజీపీ శివధర్ రెడ్డి,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తీ, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక ,ఉద్యోగ సంఘాల నేతల తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చింది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది. ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు.ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక వాహనాల వినియోగం భారీగా పెరిగింది. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది. ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపార్ట్మెంట్ లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.. ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. కంపెనీ దారులు ప్రభుత్వ ఉద్యోగులకు 10-20 శాతం వారు డిస్కౌంట్ ఇస్తారు. మహేంద్ర ఎలెక్ట్రిక్స్, ఆథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్,ఓలా తో పాలు పలు కంపెనీలు ముందుకు వస్తున్నాయి. క్యూర్ ఏరియా లో ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.. క్యూర్ ఏరియా లో డీజిల్ ఆటో లు కూడా రిట్రైరోఫిట్ గా మార్చి నడపాలని నిర్ణయం తీసుకుంది. రెడ్కో ద్వారా కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆర్థిక మంత్రి కి శాసన మండలి లో చెప్పడం జరిగింది.. ప్రజా ప్రతినిధులు ఈవి వాహనాలకు లోన్ తీసుకునేలా చెప్పడం జరిగింది. ముందుగా ఉద్యోగులకు ప్రథమ పౌరుడు సిఎస్, ,ఉద్యోగ సంఘాల నాయకులు ఈవీ వాహనాన్ని బుక్ చేసుకుంటున్నారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాపేజీ కి పంపిస్తున్నాం. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం. తెలంగాణ లో నిన్న వాహన్ పోర్టల్ లోకి చేరాం.. వాహనాన్ని కొనుగోలు చేసినప్పుడు షో రూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి చేరాలంటే ఉద్యోగులే వారధిగా ఉంటారని అన్నారు.సిఎస్ రామకృష్ణ రావు మాట్లాడుతూ నగరాన్ని కాలుష్య రహిత రాష్ట్రంగా తీర్చిద్దాలనే లక్ష్యం తో ఈవీ వాహనాలను ప్రభుత్వం తీసుకొస్తుంది. 2 వేల కిలోమీటర్ల మేరకు క్యూర్ చేయాలని ప్రభుత్వం దృఢ సంకల్పం తో ప్రణాళిక సిద్ధం చేసింది. ఢిల్లీ లాంటి ప్రాంతాల్లో ఏ విదంగా కాలుష్యం అవుతుందో చూస్తున్నాం. మహేంద్ర కంపెనీ తో పాటు చాలా మంది ముందుకు వస్తున్నారని అన్నారు.

# దివ్యాంగుల దీక్షకు బీఆర్ఎస్ మద్దతు



**హైదరాబాద్** అసెంబ్లీ బయట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను దివ్యాంగులు కలిసారు. కాగ్రెంస్ ప్రభుత్వం దివ్యాంగులను మోసం చేసిందని కేటీఆర్ కి వినతిపత్రం అందజేసారు. బుధవారం నాడు ఇందిరాపార్కు వద్ద దివ్యాంగుల నిరసన దీక్షకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటంచింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దివ్యాంగులు కూడా రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంగులకు ఎన్నికలకు ముందు ఏదైతే హామీలు ఇచ్చారో.. ఆ హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. ఎన్నికలకు ముందు దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్ ఇస్తానని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పింది. బీఆర్ఎస్ హయాంలో దివ్యాంగుల సంక్షేమ కోసం ఎంతో కృషి చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దివ్యాంగుల సంక్షేమం గంగలో కలిసిపోయింది. దివ్యాంగులు నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడింది. నెల నెలా వచ్చే పెన్షన్ కూడా సరైన సమయానికి దివ్యాంగులకు అందడం లేదు. ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాం. శాసనసభలో దివ్యాంగుల సమస్యలపై ప్రస్తావిస్తాం. బుధవారం దివ్యాంగులు చేపట్టే నిరసన దీక్షకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుంది. దివ్యాంగుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు..

# మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమం




**మద్దికేర:** మద్దికేర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ రఘురామిరెడ్డి,వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ బుధవారం రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ క్షయ ఒక అంటువ్యాధి అని,క్షయ రోగి దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని,రెండు వారాలకు మించి దగ్గు ఉండడం జ్వరం ఉన్నచో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని, క్షయ నిర్ధారణ పరీక్షలు,చికిత్స ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి జిలాని,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

- రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణ, వేసవి కాలంలో పిల్లల రక్షణపై ప్రత్యేక దృష్టి:

- జిల్లా ఎస్పీ డి. జానకి,




**మహబూబ్‌నగర్** జిల్లా ఎస్పీ డి.జానకి, మంగళవారం అడ్డాకల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండి, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “అర్రైవ్ అలైవ్ (ంతీతీతిలవ ంశ్రీతిలవ)” కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి అని, హెల్మెట్ వినియోగం, అతివేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు.అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇకపోతే, ప్రస్తుతం ప్రారంభమవుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, చిన్నపిల్లలు సెలవుల సమయంలో అజాగ్రత్తగా ప్రమాదకర చర్యల్లో పాల్గొనకుండా ఉండేలా తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అడ్డాకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కి సూచించారు. ముఖ్యంగా నీటి ప్రాంతాలు, అగ్ని సంబంధిత ప్రమాదాలు మరియు ఇతర అనవసర కార్యకలాపాల నుండి పిల్లలను దూరంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్డాకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

అక్షరగళం

బుధవారం, మార్చి 25, 2026

# అటవీ రక్షణ అందరి బాధ్యత



**నార్నూర్,** అటవీ సంపదను సంరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎస్ఆర్ఆ షీలానంద్, ఎఫ్ఎస్ఓ జాదవ్ గోపాల్ పేర్కొన్నారు. నార్నూర్ మండలంలోని హస్నాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో పూసిగూడ శివారులో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. చెట్లు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యమని అధికారులు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి పెంపకంపై శ్రద్ధ వహించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. అటవీ సంపదను కాపాడితేనే భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ నితిన్ కుమార్, సర్పంచ్ చత్రు శావ్, ఉపసర్పంచ్ జనాబాయి, కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ఉపాధి కీలకం

**– సబ్ కలెక్టర్ ఉమాహారతి**




**సంగారెడ్డి** మహిళ సాధికారతకు ఉపాధి ఎంతో కీలకం అని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్ ఉమా హారతి అన్నారు, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, ప్రాజెక్టు సిడిపిఓ సుజాత ,జిల్లా మహిళ సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, బాలసదనం సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీపై ప్రజలు అవగాహన పెంపొందించాలి

**– జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



**జగిత్యాల** ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ సిబ్బందికి అలాగే ప్రజలకు క్రమంగా క్షయ వ్యాధి టిబి పరీక్షలు నిర్వహించి, డయాలసిస్ చేయాల్సిందిగా వైద్య అధికారులకు సూచించారు. క్షయవ్యాధి పూర్తిగా నయం చేయగల వ్యాధి అని, సమయానికి పరీక్షలు చేయించుకొని సరైన చికిత్స తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆయన పేర్కొన్నారు. లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలను పాటించడం ద్వారా వ్యాధిని త్వరగా నియంత్రించవచ్చని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. లక్షణాలు, నివారణ చర్యలు, ఉచిత పరీక్షలు, చికిత్సపై వైద్య అధికారులు ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలకు క్షయ వ్యాధి పట్ల పూర్తి స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజలకు సందేశాన్ని చేరవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జిల్లా వైద్యాధికారి సుజాత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు ఇవ్వండి.. లేదా అద్దె చెల్లించండి

**– రేణిగుంట తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా....**




**రేణిగుంట** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు ఇంటి నిర్మాణం కై ఐదు లక్షల రూపాయలు రుణాలు ఇవ్వాలని లేని పక్షంలో ఇంటి స్థలం ఇచ్చేంతవరకు బాడుగదారులకు ఇంటి బాడుగ ప్రభుత్వమే చెల్లించాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వై యస్ మణి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగినది ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు డి రజాక్ వి కార్తీక్ మరియు భాను తరుణ్ దాము తదితరులు పాల్గొన్నారు

# కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవాలి

**– కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు**

**– విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ**





**నిజామాబాద్,** నేత్ర సమస్యలను అశ్రద్ధ చేయకూడదని, శరీర అవయవాలలో అత్యంత ప్రధానమైన కంటి చూపును ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. ప్రజా పాలన?ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బోర్గాం(పి) ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి బాలబాలికలకు కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కంటి చూపు మందగించకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఆకు కూరలు, క్యారెట్ వంటి వాటిని ఆహార పదార్థాలలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇదివరకు తాను కూడా దృష్టి లోపంతో ఇబ్బందిపడ్డానని, తగిన వ్యాయామాలు, సరైన ఆహారపు అలవాట్లతో ఆ సమస్యను అధిగమించానని కలెక్టర్ వెల్లడించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు వీలుగా జిల్లాలో సుమారు 70 వేల మంది వరకు విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 41 వేల మందికి కంటి పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగానే అవసరం అయిన వారికి అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నేత్ర పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. చూపు మందగించిన వారు రెగ్యులర్ గా కంటి అద్దాలను వినియోగిస్తూ సరైన పోషక ఆహారం తీసుకుంటే దృష్టి లోపం సమస్య నుండి బయటపడవచ్చని అన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని శరీరం డీహైడ్రేట్ కాకుండా అధిక మోతాదులో తాగునీటిని వినియోగించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కంటి సంబంధిత సమస్యలకు సంబంధించిన అంశాలపై విద్యార్థిని, విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ, సరైన సమాధానాలు చెప్పిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగస్వాములం అవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అశ్విని, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ పీ.ఓ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్మల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు

# జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**– జిల్లా కోర్టు, సబ్ కోర్టుల్లో బాంబ్ డిస్పోజల్ టీం, పోలీసు జగిలాలతో ప్రత్యేక తనిఖీలు**




జగిత్యాల: మార్చి 24జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు, సబ్ కోర్టు ప్రాంగణలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం మంగళవారం బాంబ్ డిస్పోజల్ టీం, పోలీసు జగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, కోర్టుల పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యక తనికి నిర్వహించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీల్లో, బాంబ్ డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం



**రాయచోటి,** అన్నమయ్య జిల్లాలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెబ్ ల్యాండ్ సమస్యలకు పరిష్కారం!...? రైతులకు 1బి, పత్రాల పంపిణీ! చేశారు. జిల్లా లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 10 రెవెన్యూ భూ సమస్యలకు పరిష్కరించి సంబంధిత పట్టాదారులకు 1-బి పత్రాలను అందజేశారు. మార్చి మొదట వారం లో డెబ్బై రెండు, ఈ వారం లో డెబ్బై 22ఏ భూమి సమస్యలకు పరిష్కారం. చూపారు. రెవెన్యూ వెబ్ల్యాండ్ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిరంతరం చర్యలు చేపడుతోందని,, ఇందులో భాగంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రెవెన్యూ వెబ్లాండ్ సమస్యలకు పరిష్కారం చూపుతూ.. మదనపల్లి, రాయచోటి సబ్ డివిజన్లో 10 వెబ్ ల్యాండ్ 1బి అడంగల్ పత్రాలకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆమోదం తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటి, మదనపల్లి సబ్ డివిజన్ల పరిధిలో గత అనేక సంవత్సరాలుగా సర్వే నంబర్ సవరణలు, సర్వే నంబర్ అడిషన్స్, అడంగల్ వివరాల సరిదిద్దడంపై పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చూపిన ప్రత్యేక చొరవతో ఏళ్ల తరబడి పరిష్కారం కాని పలు రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వెబ్ ల్యాండ్ సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరించడంతో పాటు మదనపల్లి సబ్ కలెక్టర్, రాయచోటి ఆర్.డి.ఓ ఆమోదించిన 10 వెబ్ ల్యాండ్ 1బి పత్రాలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కోర్ట్ హాల్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో 10 మంది రైతులకు వెబ్ ల్యాండ్ సమస్యలు పరిష్కరించి సంబంధిత 1బి పత్రాలను జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులకు అందజేశారు. మిగిలిన దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో పరిష్కారం కల్పిస్తామని పేర్కొన్నారు

## 13 నూతన అంబులెన్సుల

# కొనుగోలుకు దరఖాస్తులు ఆహ్వానం.


**– జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ తిరుమాని శ్రీ పూజ**



**పాడేరు** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకొని జాయింట్ కలెక్టర్ మరియు చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటీ వారి ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం కొరకు నీతి ఆయోగ్ నిధుల ద్వారా సుమారు 1.50 కోట్ల రూపాయలు కేటాయించి 13 నూతన అంబులెన్సులను కొనుగోలు చేయనున్నారని తెలిపారు. "ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకమైన పద్ధతిలో ఈ టెండర్ ప్రక్రియ నిర్వహించబడుతుందని. అర్హత కలిగిన ఏజెన్సీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల సంస్థలు లేదా సరఫరాదారులు టెండర్ నిబంధనలు మరియు పూర్తి వివరాల కోసం అధికారిక అల్లూరి జిల్లా వెబ్ సైట్ ను సందర్శించి పూర్తి నోటిఫికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలియజేశారు. ప్రభుత్వ ఎన్.ఐ.సి పోర్టల్‌లో టెండర్ షెడ్యూల్ మరియు సాంకేతిక వివరాలు అందుబాటులో ఉంచబడ్డాయని తెలుపుతూ ఇతర సందేహాల కోసం పాడేరులోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు అన్నారు.

# సిరివెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో ఘర్షణ

**– జిల్లా ఎస్పీని ఆశ్రయించిన బాధితులు**





**శిరివెళ్ల** శిరివెళ్ల : మండల కేంద్రంలోని సిరివెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన ఘర్షణ విషయంలో గాయపడ్డ బాధితులు నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో కలిసి అర్జీ ఇచ్చినట్లు బాధితులు నంద్యాల ప్రభుత్వ వైద్యశాలలో తెలిపారు. ఆళ్లగడ్డ మండలం బాచపల్లి గ్రామానికి చెందిన వంకెళ్ల పుల్లమ్మను అమే కుమారులను సంటోల్ల లింగమయ్య సంటోల్ల రామలింగం సంటోల్ల భాస్కర్ సంటోల్ల నవీన్ కిట్టు సంటోల్ల బుజ్జి పాములేటి సంటోల్ల జయమ్మ సంటోల్ల రోజా, సంటోల్ల నిర్మల, చంటోళ్ల నాగలక్ష్మి, అనసూయ, ఒంకెళ్ళ లింగమ్మ తదితరులు దాడి చేసి గాయపరిచి బెదిర చగా సిరివెళ్ల పోలీసులు నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పేర్కొన్నారు. ఇద్దరు కుమారులు శిరివెళ్ల మండలం ఇసుకపల్లె గ్రామంలో ఒకే ఇంట్లో వివాహం చేసుకున్నారని తన కుమారులకు కోడళ్ళకు మనస్పర్ధలు వచ్చి సోమవారం సాయంత్రం సిరివెళ్ల పోలీస్ స్టేషన్లో పంచాయతీ ఉందని మాకు సిరివెళ్ల పోలీసులు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా తన ఇద్దరు కుమారులతో పాటు సిరివెళ్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లినట్లు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. సిరివెళ్ల పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఒకపక్క వివరాలు అడుగుతుండగానే మరోపక్క దాడికి ప్రయత్నించారని అన్నారు. సుమారు 12 మంది మూకుమ్మడిగా కాళ్లు చేతులతో విచక్షణ రహితంగా కొట్టారని సిరివెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో ఇటుకలు ఉండగా ఇటుకలను తీసుకొని ఇటుకలతో చావబాదారని పు స్పృహ తప్పి పడిపోగా సిరివెళ్ల పోలీసు వారు 108 వాహనం ద్వారా స్థానిక ఆసుపత్రికి మరియు నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. నంద్యాల ప్రభుత్వ వైద్యశాలలో ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నామని పంచాయతీ చేసి న్యాయం చెస్తారని పోలీస్ స్టేషన్ కు వెళితే పోలీస్ స్టేషన్ ఎదురుగానే దాడి చేయడం అన్యాయమని అన్నారు. రక్షణ కల్పించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ గారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

అక్షరగళం



## అందుబాటులోకి ఈవీ పాలసీ

**హైదరాబాద్,** కాలుష్యాన్ని తగ్గించడం, పెట్రోల్ -డీజిల్‌పై ఆధారాన్ని తగ్గించడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు ప్రత్యేకంగా ఇవి పాలసీ అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ తెలిపింది. వాహనాల కొనుగోలుపై భారీ రాయితీలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ఆఫర్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలపై ఉద్యోగులకు 15% నుంచి 20% వరకు డిస్కౌంట్ ఇవ్వాలని కంపెనీలకు సూచనలు సూచనలు చేశామని, ప్రభుత్వం నుంచి ఆయా కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొన్ని వాహన తయారీ సంస్థలు అంగీకారం తెలిపాయని, దీంతో ఉద్యోగులకు తక్కువ ధరకే ఇవిలు లభించే అవకాశం ఉందని అన్నారు.అంతేకాకుండా ఇవి పాలసీ కేవలం ఉద్యోగులకే కాదు, సాధారణ ప్రజలకూ వర్తిస్తుంది. కొత్త ఎలక్ట్రిక్ కారుపై రూ.1 లక్ష వరకు ప్రోత్సాహకం అందించనున్నట్లు మంత్రి తెలిపారు. రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై 100% మినహాయింపు ఇవ్వనున్నట్లు, అలాగే దీని వల్ల మొత్తం ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారుప్రజా ప్రతినిధులు కూడా ఎలక్ట్రిక్ వాహనాలు ఉపయోగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేక వాహన రుణాలు (శ్రీనిజిబి) అందించనున్నట్లు తెలిపారు. ఇవిల వినియోగాన్ని అన్ని స్థాయిల్లో పెంచే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు.

**స్క్రాపేజ్ పాలసీతో అదనపు ప్రయోజనాలు:** 2024 సెప్టెంబర్ నుంచి అమలులో ఉన్న స్క్రాపేజ్ పాలసీ ద్వారా పాత వాహనాలను తొలగించేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారు.

పాత వాహనాలపై ఉన్న పన్ను బకాయిల మాఫీ కొత్త వాహనం కొనుగోలుపై ట్యాక్స్ రాయితీలు బైక్‌లకు రూ.5,000 వరకు కార్లకు రూ.50,000 వరకు ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు 19% వరకు ట్యాక్స్ తగ్గింపు రాష్ట్రంలో స్క్రాపింగ్ సెంటర్లు రంగారెడ్డి జిల్లాలో కొత్తూరు, సిద్దిపేట జిల్లా వర్గల్, సంగారెడ్డి జిల్లా పాశమైలారం ప్రాంతాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఇవి పాలసీ వల్ల ప్రయోజనాలు ఏంటి ఎలక్ట్రిక్ వాహనాలు మరింత చవకగా లభించనున్నాయి

?? కాలుష్యం తగ్గించడంలో సహాయపడుతుంది భవిష్యత్తులో పర్యావరణానికి అనుకూలమైన రవాణా పెరుగుతుంది మొత్తానికి, ఈ పాలసీ ఉద్యోగులు, సామాన్యులు, ప్రజా ప్రతినిధులు అందరికీ లాభదాయకంగా మారనుంది.

## మరో 3 రోజులు వర్షాలు

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. మరో మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాతావరణ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆవర్తనం ఉత్తరాంధ్రపై 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుంది. ఆవర్తన, ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. అక్కడక్కడా పిడుగులతో కూడిన వానలు కురిసేందుకు అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.మెరుపులు, ఈదురుగాలులతో రాయలసీమ, కోస్తా జిల్లాల్లో వర్షాల అవకాశం ఉంది. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. పిడుగుపాట్ల ప్రమాదం ఉన్నందున బయటకు వెళ్లే వారు జాగ్రత్త వహించాలని సూచించింది. ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లోనూ కొన్ని చోట్ల పిడుగులతో తేలికపాటి వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. వర్షాలు, పిడుగులు పడే సమయంలో జనాలు చెట్ల కింద, పొలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. బహిరంగ ప్రదేశాల్లో ఎత్తైన నిర్మాణాలు, చెట్ల కింద ఉండకూడదన్నారు.

## చెత్తా అంత మా నియోజకవర్గమా...

**హైదరాబాద్,** తెలంగాణ అసెంబ్లీ వేదికగా మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. తన నియోజకవర్గ సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ... జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ దుస్థితిని వివరిస్తూ చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. నగరం నలుమూలల నుంచి వచ్చే చెత్త అంతా తన నియోజకవర్గంలోనే పడుతోందని, ఆ వాసన భరించలేక "నేను ఎందుకు మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉన్నానా?" అని బాధపడుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డును "స్పెషల్ కేటగిరీ" కింద అభివృద్ధి చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. అక్కడ పేరుకుపోయిన చెత్త గుట్టల వల్ల స్థానిక ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మేడ్చల్‌ను ముక్కలు ముక్కలు చేశారని అన్నారు. 61 గ్రామాలు, మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలిపేసి కేవలం 16 వార్డులుగా మార్చడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, కనీసం డ్రైనేజీలు, రోడ్లు కూడా సరిగ్గా లేవని మండిపడ్డారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబును ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ... "శ్రీధరన్న.. జర నన్ను పట్టించుకో.. మా జిల్లా ఇంచార్జ్ మంత్రివి నువ్వే, మా మేడ్చల్ మీద కొంచెం కనికరం చూపించు" అంటూ తనదైన శైలిలో వేడుకున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి జీహెచ్ఎంసీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## బెజవాడలో స్లీపర్ సెల్స్

**విజయవాడ,** విజయవాడలో ఉగ్రమూలాలు కలకలం రేపుతున్నాయి. పాకిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్లతో సంబంధాలు కలిగి ఉండి, సోషల్ మీడియా ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ సెల్) విభాగం, విజయవాడ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొహ్మద్ రహమతుల్లా షరీఫ్, మిర్జా సొహైల్ బేగ్, మొహ్మద్ దానిష్ అనే ఈ నిందితులు ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి వేదికల ద్వారా యువతను జిహాదీ భావజాలం వైపు ఆకర్షిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ముగ్గురు యువకులకు పాకిస్థాన్ నుంచి నిధులు అందుతున్నాయని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల యువకులతో గ్రూపులు ఏర్పాటు చేసి వారిని ఉగ్రవాదం వైపు పురిగొల్పుతున్నారని నిఘా వర్గాలు గుర్తించాయి. విజయవాడలోని వించిపేట, భవానీపురం ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి వీరిని అరెస్ట్ చేశారు.నిందితులు సామాన్య వ్యక్తుల్లా ఉంటూనే ఇలాంటి కార్యకలాపాలను కొనసాగిస్తున్నారుదొరికారు. వించిపేట ఆటోనగర్‌లో వర్కర్‌గా, రహమతుల్లా షరీఫ్ బైక్ డ్రైవర్‌గా, సోహైల్ బేగ్ బిర్యానీ దుకాణంలో క్యాషియర్‌గా పనిచేస్తున్నారు. వీరు విజయవాడ వన్‌టౌన్‌లోని ఒక మసీదు వద్ద కలుసుకునేవారని, వీరితో దేశవ్యాప్తంగా మరో 10 మంది టచ్‌లో ఉన్నారని విచారణలో తేలింది. ముఖ్యంగా రహమతుల్లా షరీఫ్ ఇంటర్నెట్‌లో పేలుడు పదార్థాల తయారీ గురించి వెతికినట్లు ఆధారాలు లభించాయి. పోలీసులు అతడి ఇంటికి వెళ్లినప్పుడు 'మీరు వస్తారని నాకు తెలుసు' అంటూ రియాక్ట్ కావడంతో అధికారులు షాకయ్యారు. వీరిపై ఉపా (ఐంఖం), ఐటీ చట్టంతో పాటు బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## క్షయవ్యాధిపై అవగాహనా ర్యాలీ

**విశాఖపట్నం** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా విశాఖలో అవగాహన ర్యాలీ జరిగింది.కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రారంభించారు.ఈ వ్యాధి బారిన పడినవారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడినట్లయితే వ్యాధి నివారణ జరుగుతుందని అన్నారు.?

## సింహాచలంలో వార్షిక చందనోత్సవం

### - సమీక్షించిన మంత్రి డోలా

**విశాఖపట్నం** ఏప్రిల్ 20వ తేదీన జరగనున్న విశాఖ సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక చందనోత్సవం సన్నద్ధత, ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది.స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమీక్షించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తూర్పు, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు,అధికారులు పాల్గొన్నారు.గత అనుభవాల దృష్ట్యా అధికారులు చందనోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# కిలోమీటర్ల మేర బారులు తీరిన ఆటోలు



**హైదరాబాద్** నగరంలో కొన్నిచోట్ల పెట్రోల్ కొరత వేధిస్తోంది. నగరంవ్యాప్తంగా పలు పెట్రోల్ బంకులు మూతపడటంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. ముఖ్యంగా ఉప్పల్, మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల యజమానులు సడన్‌గా విక్రయాలను నిలిపివేసి, గేట్ల వద్ద నో స్టాక్బోర్డులను ఏర్పాటు చేశారు. దీంతో పెట్రోల్ కోసం కిలోమీటర్ల మేర తిరుగుతున్న వాహనదారులకు నిరాశే ఎదురవుతోంది.అయితే, క్షేత్రస్థాయిలో అసలు నిల్వలు లేక బంకులు మూసేశారా? లేక పెరగబోయే ధరల దృష్ట్యా లాభాల కోసం యజమానులే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు గ్యాస్ సిలిండర్ల కోసం ఆటోలు బారులు తీరుతుంటే, మరోవైపు పెట్రోల్ బంకులు మూతపడటం సామాన్యుల జీవితాన్ని అతలాకుతలం చేస్తోంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఈ కృత్రిమ కొరతపై స్పందించకపోవడం, బంకుల తనిఖీలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర ఇంధన సరఫరాపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.ఉప్పల్, మల్లాపూర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు అకస్మాత్తుగా మూతపడ్డాయి. లాభాల కోసం యజమానులు కావాలనే 'నో స్టాక్' బోర్డులు పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంధన కొరతపై ప్రభుత్వం నుండి ఎటువంటి అధికారిక ప్రకటన లేదా నియంత్రణ చర్యలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజల ఇబ్బందులు: వాహనాల్లో పెట్రోల్ లేక ఆఫీసులకు, పనులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెరిచి ఉన్న కొన్ని బంకుల వద్ద వాహనదారుల రద్దీ విపరీతంగా పెరిగింది.హైదరాబాద్ లో ఎల్‌పీజీ గ్యాస్ కొరత పెరుగుతోంది. మంగళవారం లక్డీకాపూల్ ప్రాంతంలో గ్యాస్ కోసం ఆటోలు కిలోమీటర్ల మేర క్యూ కట్టడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఏజీ ఆఫీస్ నుండి మొదలై లక్డీకాపూల్‌లోని భారత్ పెట్రోల్ బంక్ వరకు సుమారు 300 ఆటోలు గ్యాస్ కోసం వరుసలో నిలబడ్డాయి. గ్యాస్ నింపుకోవడానికి ఒక్కో ఆటో డ్రైవర్ దాదాపు రెండు గంటల పాటు వేచి చూడాల్సి వస్తోంది.మరోవైపు, గ్యాస్ కొరతను సాకుగా చూపుతూ కొన్ని పెట్రోల్ బంకులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతుండటంతో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉండటం, మరోపక్క వందలాది ఆటోలు రోడ్డుపై క్యూ కట్టడంతో లక్డీకాపూల్ జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యుద్ధం కారణంగా సరఫరా దెబ్బతిందని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో తమ ఆకలి మంటలను ఎవరు తీరుస్తారని ఆటో కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

## పరిష్కారం లేని సమస్య

**న్యూఢిల్లీ,** తాను పార్టీ వీడటాన్ని ఉద్దేశించి, జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది పరిష్కారం లేని (పార్టీని వీడటం) సమస్యగా అభివర్ణించారు. ఈ సమస్యకు పరిష్కారం తన వద్దలేదని, అలాగే కాంగ్రెస్ వద్ద కూడా లేదని వ్యాఖ్యానించారు.ఉదయం అందరూ స్థానిక బండారి గార్డెన్‌కు రావాలని కార్యకర్తలు, అభిమానులకు పిలుపునిచ్చారు. భవిష్యత్తు పయనం ఎలా ఉంటుందో తెలియదని అన్నారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని, తాను పార్టీ వీడి వెళుతున్నానని తెలిసి, ఇలా వచ్చి అలా వెళుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఉంటూ స్వపక్షంతో యుద్ధం చేయలేనని అన్నారు. రేపు తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని వెల్లడించారు. సమస్య పరిష్కరించలేని స్థాయికి చేరుకుందని, అందుకు కారకులు ఎవరో కూడా గుర్తించాలని అన్నారు. తాను పార్టీ మారడం కాస్త ఇబ్బందికర అంశమే అన్నారు. రాజకీయంగా ఏదో నిర్ణయం తీసుకుంటానని అన్నారు. తన నిర్ణయం దైవనిర్ణయంగా ఆయన పేర్కొన్నారు.రాజకీయాల్లో తనది పూలబాట కాదని, ముళ్లబాట అన్నారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, మల్లు భట్టివిక్రమార్కకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన అధిష్ఠానం, తనను ఎందుకు నిర్లక్ష్యం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చెబుతున్నదేమిటి, చేస్తున్నదేమిటని నిలదీశారు.నాలుగు దశాబ్దాలుగా తన వెన్నంటి ఉండి, రాష్ట్రస్థాయిలో తనకు గుర్తింపు రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు అన్నారు. ఇలాంటి పార్టీని వీడటం ఇబ్బందికరమే అన్నారు. జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు వరుసగా ఆయనను కలుస్తున్నారు. ఈరోజు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ జగిత్యాలలో జీవన్ రెడ్డితో సమావేశమయ్యారు. పార్టీని వీడవద్దని కోరారు. కానీ జీవన్ రెడ్డి మాత్రం పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు.

## నమాజ్ మధ్యలో దుర్గాస్తుతి

**న్యూఢిల్లీ,** హైదరాబాద్‌కు చెందిన బీజేపీ ఫైర్ బ్రాండ్ నేత మాధవీలత మరోసారి వార్తల్లో నిలిచారు. ఢిల్లీ విమానాశ్రయంలోని మహిళల ప్రార్థనా మందిరంలో ఆమె వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. విమానాశ్రయంలోని మహిళల ప్రార్థనా గది లో ముస్లిం మహిళలు నమాజ్ చేసుకుంటున్న సమయంలో, మాధవీలత అక్కడికి వెళ్లి గట్టిగా దుర్గాస్తుతి పఠించినట్లు వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఇతర మతస్థులు ప్రార్థనలు చేసుకుంటున్న చోట ఉద్దేశపూర్వకంగానే ఆమె ఇలా ప్రార్థనలు చేస్తూ వారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించారని పలువురు నెటిజన్లు ఆరోపిస్తున్నారు.ఎయిర్‌పోర్టుల్లో ఉండే ప్రార్థనా గదులు అన్ని మతాల వారికి అందుబాటులో ఉంటాయి. అయితే, అక్కడ ముస్లిం మహిళలు ప్రార్థనల్లో నిమగ్నమై ఉన్న తరుణంలో, మాధవీలత అక్కడికి వెళ్లి వారి మధ్యలో కూర్చుని గట్టిగా హిందూ మంత్రాలు పఠించడం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఇది ఇతర మతస్థులను రెచ్చగొట్టే చర్యేనని కొందరు విమర్శిస్తుండగా, తమ మత ప్రార్థనలు చేసుకునే హక్కు ఎక్కడైనా ఉంటుందని ఆమె మద్దతుదారులు వాదిస్తున్నారు. మాధవీలతకు వివాదాలు కొత్తేమీ కాదు. గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమయంలో హైదరాబాద్ పాతబస్తీలో రామనవమి శోభాయాత్ర సందర్భంగా ఒక మసీదు వైపు అదృశ్య బాణాన్ని వదిలినట్లు సైగ చేయడం దేశవ్యాప్తంగా పెను వివాదానికి దారితీసింది. దీనిపై పోలీసులు ఆమెపై కేసు కూడా నమోదు చేశారు. అలాగే పోలింగ్ రోజున బురఖా ధరించిన మహిళల ఓటర్ ఐడీ కార్డులను స్వయంగా తనిఖీ చేస్తూ, వారి ముఖాలను చూపించాలని పట్టుబట్టడం కూడా అప్పట్లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటనపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయ్యి కేసు నమోదు చేయాలని ఆదేశించింది.

### కూటమి ప్రభుత్వంతోనే


## రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### - తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.




**తిరుపతి** తిరుపతిలోని తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.2019 నుండి 2024 వరకు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో వెనకబడిందని, అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, వారు స్వార్థ రాజకీయాలకు పాల్పడ్డారని తెలిపారు.మన యువనేత నారా లోకేష్ గారు నిరుద్యోగ యువత కోసం ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించడం శుభపరిణామమన్నారు.తిరుమల పవిత్రతను కాపాడటంలో మరియు భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వంలో తిరుమలను ప్రపంచస్థాయి పుణ్యక్షేత్రంగా మరింతగా తీర్చిదిద్దుతుందని ధీమా వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వ హయాంలో అనేక కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వం వైపు ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు దేవనారాయణ రెడ్డి, ఊట్ల సురేంద్ర ,పుష్పవతి, బి జీ కె యాదవ్, పార్లమెంట్ కమిటీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్, 22 ఏ, రీసర్వే, కోర్టు కేసులు, రెవెన్యూ, , పి జి ఆర్ ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్




**తిరుపతి** మ్యుటేషన్, రెవెన్యూ, 22 ఏ, రిసర్వే పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు లతో కలసి వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి త్వరతగతిన పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్. డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మిని కాన్ఫిరెన్స్ హాలు నందు వర్చువల్ గా జిల్లా లోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు సంబంధిత అధికారులతో మ్యుటేషన్,22 ఏ, రీ?సర్వే, కోర్టు కేసులు, రెవెన్యూ, పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ బాధ్యతాయుతంగా అందరూ కలసి సమన్వయముతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో లబ్ధిదారులకు సంబంధించిన మ్యుటేషన్,22 ఏ, రీ?సర్వే రెవెన్యూ, ఇతర రెవెన్యూ సేవలు, పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ క్యాస్ట్ వెరిఫికేషన్ తదితర అంశాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో జిల్లాలోని అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు పూర్తిస్థాయిలో బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవ్వాలంటే రెవెన్యూ అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే అది ప్రభుత్వంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.మ్యుటేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూముల మ్యుటేషన్, పట్టాదారు పాస్‌బుక్ సవరణ, రికార్డుల నవీకరణ అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువు లోపల పరిష్కారం చూపాలన్నారు. అలాగే పెండింగ్ మ్యుటేషన్ దరఖాస్తులను మండల స్థాయిలో ప్రత్యేక సమీక్షల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.రీ?సర్వే రెవెన్యూ అంశాలపై స్పష్టతరీ?సర్వే కారణంగా ఏర్పడుతున్న భూసరిహద్దుల సమస్యలు, రికార్డుల వ్యత్యాసాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు.రీ?సర్వే రెవెన్యూ కేసుల్లో ఫిర్యాదులు రాకుండా ముందస్తుగా పరిశీలన చేసి, రైతులు మరియు భూస్వాములకు న్యాయం చేయాలని ఆదేశించారు.పట్టాదారు పాస్‌పుస్తకాలను సంబంధిత పట్టాదారులకే మాత్రమే అందించాలని స్పష్టంగా ఆదేశించారు.పట్టాదారుల కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గానీ లేదా ఇతర వ్యక్తులకు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పాస్‌పుస్తకాలు ఇవ్వరాదని తెలిపారు.పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలోసంబంధిత వ్యక్తి స్వయంగా హాజరుకావడం,గుర్తింపు పత్రాలు పరిశీలించడం,రికార్డుల సరిపోలిక నిర్ధారించుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.పాస్‌పుస్తకాల దుర్వినియోగం, అవకతవకలకు తావు లేకుండా పారదర్శకతతో పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారనీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు ప్రతి ఫిర్యాదును గడువులో తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు.పెండింగ్ ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్యాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియలో నిబంధనలు తప్పనిసరి క్యాస్ట్ వెరిఫికేషన్ (కుల ధృవీకరణ) ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని ఆదేశించారు.అర్హత కలిగిన వ్యక్తులకు మాత్రమే ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, అసంపూర్ణ పత్రాలు, తప్పుడు సమాచారం ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయరాదని స్పష్టం చేశారు.క్యాస్ట్ వెరిఫికేషన్ సమయంలోదరఖాస్తుదారుడి మూల ధృవపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలి,రెవెన్యూ రికార్డులు, పూర్వ సర్టిఫికెట్లు సరిపోల్చాలి,అవసరమైతే క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించాలన్నారు.ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం, అక్రమాలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్ ద్వారా కాల్స్‌కు తక్షణ స్పందన ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజలు చేసిన కాల్స్‌కు సత్వర స్పందనతో పాటు సమస్య పరిష్కారం కనిపించాలన్నారు. కేవలం కాల్ నమోదు చేయడమే కాకుండా, సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లకు సూచించారు. ప్రతి ఆర్డీఓ, తహసీల్దార్ తమ పరిధిలోని రెవెన్యూ కార్యాలయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ,ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, పారదర్శకతతో పని చేయాలని ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. అర్జీదారులు సమర్పించే ప్రతి దరఖాస్తు, ప్రతి ఫిర్యాదు మన సమస్యగా భావించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు.ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, అనురాధ,భరత్ నాయక్, డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, ఏపీ ఐ ఐ సి జోనల్ మేనేజర్ శ్రీవిజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్. అరుణ్ కూమర్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, వర్చువల్ గా తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ 2.0

## - కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ...

**విజయవాడ,** ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే బృహత్తర లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0' అమలు కోసం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' (ప్రతి ఇంటికీ కుళాయి నీరు) లక్ష్యాన్ని సాకారం చేసేలా కేంద్రం, ఏపీ మధ్య ఈ ఒప్పందం జరిగింది. ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హాజరుకాగా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తన క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ ద్వారా, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. జల్ జీవన్ మిషన్‌ను 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి సురక్షితమైన, స్థిరమైన తాగునీటిని అందించాలనేది మా ప్రభుత్వ లక్ష్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఇది కూడా ఒకటి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు" అని అన్నారు.

ఇదే సమయంలో, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వర్చువల్‌గా మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జేజేఎం 2.0కు అనుమతి ఇచ్చామని తెలిపారు.

"ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంపై ప్రధాని మోదీతో సంప్రదించారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ఆయన చేసిన ప్రతిపాదనకు ధన్యవాదాలు. మొదటి దశలో 16 కోట్ల గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇచ్చాం. మిగిలిన 3 కోట్ల ఇళ్లకు సురక్షిత నీటిని అందించాల్సి ఉంది" అని ఆయన వివరించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు డ్వాక్రా మహిళల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ తాజా ఎంఓయూతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయనున్నారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్, మెయింటెనెన్స్‌కు ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగానే నిర్వహణ బాధ్యతలను పంచాయతీలకు అప్పగించనుంది. త్వరలోనే ఏపీలోని జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం ఏర్పాటు చేసి, ప్రాజెక్టు లక్ష్యాలను నిర్దేశించనుందామని కేంద్ర మంత్రి పాటిల్ తెలిపారు. జల్ జీవన్ మిషన్ విజయవంతానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని, దీనిని ఏపీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. 2047 నాటి 'వికసిత భారత్' లక్ష్యం నెరవేరాలంటే ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు చేరడం అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు

## నేడు ఎంపీడీవో కార్యాలయం నందు

## సర్పంచులకు సన్మాన కార్యక్రమం

**- మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ.**



**తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గ్రామ సర్పంచులకు బుధవారం రోజున ఉదయం 11 గంటలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆర్.రామాంజనమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచుల పదవీకాలం మరికొద్ది రోజులలో పూర్తవుతున్న సందర్భంగా వారు నిబిడి గెలిచి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మండల పరిధిలోని గల 23 గ్రామాల సర్పంచులకు తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.కావున ఈ సన్మాన కార్యక్రమానికి మండల పరిధిలోని గల అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు తప్పక హాజరు కావాలని ఎంపీపీ రామాంజనమ్మ తెలియజేశారు.

## తుంగభద్ర నదిపై మేలి గనూరు దగ్గర

# వరద కాలువ నిర్మించాలి

**- కుంభలూరు దగ్గర తుంగభద్ర నదిపై ఆగిపోయిన బ్రిడ్జిని నిర్మించాలి**



**కౌతాళం** ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ మన మండలంలో ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు పత్తి ,మిరప, వేరుశనగ, ఉల్లి ,తదితర పంటలు నేలపాలై, రైతులు పెట్టిన పెట్టుబడులురాక ఇతర ప్రాంతాలకు వలసలు ఈ సంవత్సరం పెరిగిపోయినాయని పేర్కొన్నారు.గతంలో మన మండలంలో ఎల్ఎల్సీ నీళ్లు పుష్కలంగా రైతులకు సాగునీరు అందేది. రైతులు పిల్లాపాపలతో గ్రామాల్లో సంతోషంగా ఉండేవారు కాలానుగుణంగా కాలువ నీరు చివరి ఆయకట్టకు అందక రైతులు ఆ భూముల్లో వర్షాధార మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు.కరువు వలసలు నివారణ కొరకు రైతులకు ప్రత్యామ్నాయంగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కీర్తిశేషులు సుబ్బారాయుడు గతంలో అనేకసార్లు ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోయిన ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదని వారు అన్నారు. రైతు సంఘం గా అనేకసార్లు ఆందోళనలు, ధర్నాలు ,పాదయాత్రలు చేసి రాజకీయ నాయకులకు, నీటిపారుదల మంత్రులకు, అధికారులకు, ముఖ్యమంత్రులకు చెప్పిన ఈ ప్రభుత్వాలకు చెవికి ఎక్కడం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం మండల నాయకులు, నియోజకవర్గం ఇన్చార్జులు, జిల్లా నాయకులు మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ నిర్మించి ఈ ప్రాంతంలో వలసలు, కరువు, ఆత్మహత్యలు నివారించి మండల ప్రజలకు సాగునీరు అందించి కాపాడాలని నాయకులకు, అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న రైతు సంఘం మండల నాయకులు హనుమంతు, నారాయణ, కేశవ స్వామి, నరసప్ప, రామలింగా ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్పివి వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన...

**- డిప్యూటీ డిఎంహెచ్ఓ రఘురామిరెడ్డి**



**మద్దికేర:** మద్దికేర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 14 సంవత్సరాలు పూర్తయిన బాలికలకు మరియు వారి కుటుంబ సభ్యులకు డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ రఘురాం రెడ్డి హెచ్పివి వ్యాక్సిన్ పై మంగళవారం రోజున అవగాహన కలిగించారు.అనంతరం మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నుండి రక్షించడానికి హెచ్పివి వ్యాక్సిన్ దోహదపడుతుందన్నారు. అనంతరం వైద్యాధికారుల ఆధ్వర్యంలో బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ రాగిణి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మీ,విజయ్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివపురం గూడెంలో ప్రమాదం



**ఆత్మకూరు** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గూడెం లో కరెంటు హెల్పర్ షేక్ ఇబ్రహీం కరెంటు లైన్ పోయింది అంటూ కరెంటు పోల్ ఎక్కి లైన్ బిగిస్తుండగా, ఒక్కసారిగా కరెంటు రావడంతో కరెంటు షాక్ తగిలి, ఒకసారి గా కరెంటు పోల్ పైనుంచి మంటలతో కిందికి పడిపోయాడు, అక్కడే ఉన్న చెంచు గిరిజనులు, అతని చూసి, అక్కడ ఎటువంటి వాహనాలు, లేకపోవడంతో వెంటనే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు, 108 కు ఫోన్ చేసి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి, తీసుకువెళ్లారు

## చెట్లు కాపాడండి, ప్రకృతిని రక్షించండి.



మండల పరిధిలోని నేరణికి గ్రామంలో మంగళవారం చెట్లు కాపాడండి ప్రకృతిని రక్షించండి అనే నినాదంతో ఆలూరు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కళాజాత బృందం వివిధ మ్యాజిక్ షో ల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అడవి మరియు కొండ ప్రాంతాలకు నిప్పు పెట్టకూడదని అలాగే చెట్లు నరికి పర్యావరణాన్ని కలుషితం చేయవద్దని తెలియజేశారు.ప్రకృతి మనిషి జీవనానికి ఆధారం.కానీ చెట్లను విపరీతంగా నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటోంది.అడవులు తగ్గిపోవడం,గాలి కాలుష్యం పెరగడం,వాతావరణ మార్పులు వంటి సమస్యలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి.పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లను నరికి వేయడం తగ్గించి,మరిన్ని మొక్కలు నాటడం అవసరమన్నారు.ప్రతి ఒక్కరూ ప్రకృతిని సంరక్షించే బాధ్యత తీసుకుంటేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో నేరణికి వెస్ట్ ఇంచార్జ్ బిట్ ఆఫీసర్ విమల్ కుమార్,నేరణికి ఈస్ట్ బిట్ ఆఫీసర్ బాలకృష్ణ, దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప,టీడీపీ జిల్లా ఆర్గనైజర్ సెక్రటరీ మల్లికార్జున,గిరప్ప,పోస్ట్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా తుగ్గలి లో

# దేశపు ఎద్దుల రాతి దూలము పోటీలు



**తుగ్గలి:** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రమైన తుగ్గలి లో ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ల సహాయ సహకారాలతో 28వ తేదీ శనివారం రోజున గ్రామ పెద్దల సమక్షంలో దేశపు ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి తుగ్గలి నాగేంద్ర 30000, రెండవ బహుమతి బెస్త ఐస్ మల్లయ్య 25000,మూడవ బహుమతి గుత్తి ఎస్సై సురేష్ 20000, నాలుగవ బహుమతి బెస్త పరుశురాం 15000, ఐదవ బహుమతి శ్రీఆంజనేయులు 10000, ఆరవ బహుమతి తుగ్గలి ట్రాక్టర్ యూనియన్ 5000 రూపాయల నగదు బహుమతులను అందజేయనున్నారు.ఆసక్తిగల వృషభ యజమానులు 28వ తేదీ ఉదయం 8 గంటల లోపు 9959491416, 9603310110 నంబర్లను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

## భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**న్యూఢిల్లీ** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు.అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయని, ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, హర్మూజ్ జలసంధి మీదుగా భారత చమురు నౌకలు వస్తున్నాయని వెల్లడించారు.ఆ నౌకలు సురక్షితంగా మన పోర్టులకు చేరేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అక్కడి నుంచి 3.54 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చామని అన్నారు. ఈ దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారని సభకు తెలిపారు. గల్ఫ్ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కారమని ప్రధాని మోదీ అన్నారు.

## తప్పుడు కేసులు పెరుగుతున్నాయి

**న్యూఢిల్లీ** దేశవ్యాప్తంగా క్రిమినల్ న్యాయ వ్యవస్థలో పెరుగుతున్న తప్పుడు ఫిర్యాదులు, కల్పిత ఆరోపణలు, నకిలీ సాక్ష్యాల సమస్యపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై విచారణ జరిపి ఈ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణ మే 11న జరిగే అవకాశం ఉంది.భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), 2023లోని సెక్షన్లు 215, 379లను ఉన్నది ఉన్నట్లుగా అన్వయించడం వల్ల పలు శిక్షాస్మృతి నిబంధనలు నీరుగారిపోతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్లను తప్పుడు ఎఫ్ఐఆర్‌లతో, కోర్టులను తప్పుడు కేసులతో ముంచెత్తుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం తప్పుడు కేసుల బాధితులు నేరుగా న్యాయపోరాటం చేసేందుకు కోర్టు నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి కావడం, జవాబుదారీతనానికి ఇది అడ్డంకిగా మారిందని పిటిషనర్ వాదించారు.తప్పుడు కేసుల బెదిరింపుల వల్ల అమాయకులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాలో ఒక కుటుంబం తప్పుడు కేసుల బెదిరింపులతో ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో, తప్పుడు కేసుల బాధితులు నేరుగా కోర్టు అనుమతితో ఫిర్యాదు చేసేలా బీఎన్ఎస్ఎస్ చట్టంలోని నిబంధనలకు సరైన భాష్యం చెప్పాలని పిటిషనర్ కోరారు. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవాలని, అమాయక పౌరులను కాపాడేందుకు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## క్రైస్తవంలో మారితే ఎస్సీ హోదా రద్దు

**న్యూఢిల్లీ,** ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారి, దానిని చురుకుగా ఆచరిస్తే, అతను షెడ్యూల్డ్ కుల సమాజంలో సభ్యుడిగా కొనసాగలేడని పేర్కొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వును సుప్రీంకోర్టు సమర్థించింది. హిందూమతం, సిక్కు మతం లేదా బౌద్ధమతం కాకుండా వేరే మతాన్ని ఆచరించే ఏ వ్యక్తిని షెడ్యూల్డ్ కుల సభ్యునిగా పరిగణించలేమని సుప్రీం కోర్టు పేర్కొంది. మాత మార్పిడిలపై మంగళవారం సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. మరో మతంలోకి మారడం వల్ల షెడ్యూల్డ్ కుల హోదాను కోల్పోతారని కూడా కోర్టు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వులో స్పష్టం చేశారని, ఈ ఉత్తర్వు కింద విధించిన నిషేధం సంపూర్ణమైనదని కోర్టు పేర్కొంది. 1950 నాటి ఉత్తర్వులోని సెక్షన్ 3లో పేర్కొనని ఏ మతంలోకి మారినా, పుట్టుకతో సంబంధం లేకుండా తక్షణమే షెడ్యూల్డ్ కుల హోదాను కోల్పోతారని కోర్టు స్పష్టం చేసింది.సెక్షన్ 3 ప్రకారం షెడ్యూల్డ్ కులానికి చెందిన సభ్యునిగా పరిగణించని వ్యక్తి, రాజ్యాంగం లేదా మరే ఇతర చట్టం కింద ఎలాంటి చట్టబద్ధమైన ప్రయోజనం, రక్షణ, రిజర్వేషన్ లేదా హక్కును పొందలేరని లేదా క్లెయిమ్ చేయలేరని కోర్టు తీర్పు ఇచ్చింది.షెడ్యూల్డ్ కులం లేదా షెడ్యూల్డ్ తెగ సభ్యునిగా గుర్తింపు పొందాలంటే, ఒక వ్యక్తి రాజ్యాంగం ప్రకారం ప్రత్యేకంగా నోటిఫై చేయబడి, గుర్తించిన అటువంటి కులం లేదా తెగకు తాను చెందినవాడినని స్పష్టంగా నిరూపించుకోవాలి.క్రైస్తవ మతంలోకి మారి, పాస్టర్‌గా పనిచేస్తున్న ఒక వ్యక్తి తనపై దాడి చేశారని ఆరోపిస్తూ కొందరు వ్యక్తులపై షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టం కింద కేసు దాఖలు చేసిన కేసులో ఈ ఉత్తర్వు జారీ అయ్యింది. అతను ఎస్సీ,ఎస్టీ చట్టం కింద రక్షణ కోరగా, ఆ పాస్టర్ మతం మారి క్రైస్తవ మతాన్ని చురుకుగా ఆచరిస్తున్నందున ఆ చట్టం చెల్లదని నిందితులు సవాలు చేశారు.ఏప్రిల్ 30, 2025 నాటి ఉత్తర్వు ద్వారా కుల వ్యవస్థ క్రైస్తవ మతానికి విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పేర్కొంది. అందువల్ల అటువంటి వ్యక్తులకు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నివారణ) చట్టంలోని నిబంధనల ప్రయోజనాలు నిరాకరించింది. క్రైస్తవ మతంలోకి మారి, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని ప్రయోగించిన ఫిర్యాదిదారు దాఖలు చేసిన ఆరోపణలను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ ఎన్. కొట్టివేశారు

## జాబ్ క్యాలెండర్ పై షర్మిళ తీవ్ర విమర్శలు

**విజయవాడ,** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొండంత రాగం తీసి కూసింత పాట పాడినట్లుగా ఈ క్యాలెండర్ ఉందని, ఇది యువతను మోసం చేయడమేనని ఆమె ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను నిరాశపరిచారని అన్నారురాష్ట్రవ్యాప్తంగా 1.80 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, కేవలం 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం యువతకు అన్యాయం చేయడమేనని షర్మిల పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్ చూసి అంతా తుస్సుమనిపించిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. వాస్తవ ఖాళీలు ఎన్ని, వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతోపాటు, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కూడా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

**షర్మిళపై రాచమల్ల ఫైర్** వైసీపీ అధినేత జగన్ ను టార్గెట్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల చేస్తున్న విమర్శలపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిప్పులు చెరిగారు. వివేకానంద రెడ్డి మరణం తర్వాత అది 'గుండెపోటు' అని ప్రచారం చేయడంలో జగన్ హస్తం ఉందన్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.వివేకా మరణించిన సమయంలో అది గుండెపోటు అని కేవలం సాక్షిలోనే కాదు, 'ఎల్లో మీడియా'లో కూడా వార్తలు వచ్చాయని రాచమల్లు గుర్తు చేశారు. ఎల్లో మీడియా గురించి షర్మిల ఎందుకు మాట్లాడటం లేదని ఆయన నిలదీశారు. వివేకా మరణం గురించి ఆయన బావమరిది శివప్రకాశ్ రెడ్డి అందరికీ ఫోన్ చేసి చెప్పారని, ఆ తర్వాతే మీడియాలో వార్తలు వచ్చాయని వివరించారు.సంస్కారం, కుటుంబ గౌరవం కోసమే జగన్ ఇప్పటికీ ఈ అంశాలపై మౌనంగా ఉన్నారని, అది ఆయన చేతకానితనం కాదని రాచమల్లు పేర్కొన్నారు. దమ్ము, ధైర్యానికి కేరాఫ్ అడ్రస్ జగన్ అని ఆయన కొనియాడారు. తప్పుడు విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని, వాస్తవాలను గ్రహించాలని షర్మిలకు హితవు పలికారు.

## అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధం.

## రూ 2 లక్షల ఆస్తి నష్టం.

**రుద్రవరం.** మండలంలోని హరినగరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంలో గుడిసె దట్టమయింది. గ్రామస్తుల వివరాల మేరకుగ్రామానికి చెందిన భేతి కనకమ్మ ఇంటిలో తెల్లవారుజామున హఠాత్తుగా మంటలు వ్యాపించి గుడిసెపూర్తిగ దగ్ధమైందన్నారు. ఈ ప్రమాదంలో వంట సామాగ్రి, దుస్తులు, ధాన్యం, టీవీ, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి అన్నారు.

ప్రమాదంలో దాదాపు 2 లక్షల దాకా నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఇంటిలో మంటలు వ్యాపించడంతో గ్రామస్తులు సకాలంలో స్పందించి మంటలను ఆర్పీ వేశారు. కాలిన గుడిసెను విఆర్ఓ పుల్లయ్య పరిశీలించారు. నష్టం వివరాలను నివేదిక గా తయారుచేసిరెవెన్యూ అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

# రణవీర్ సింగ్ విశ్వరూపం..

## రికార్డులను తుడిచిపెడుతున్న 'ధురంధర్'




బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర ఆవిష్కృతమవుతోంది. యువ నటుడు రణవీర్ సింగ్ నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, రంజాన్ సెలవులను అందిపుచ్చుకుని కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్ల గ్రాస్ మార్కును అధిగమించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడంతో థియేటర్లు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా రణవీర్ సింగ్ నటన, ఆదిత్య ధర్ మేకింగ్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం కూడా సినిమా స్థాయిని పెంచింది. ఈ చిత్రం సృష్టిస్తున్న ప్రభంజనం ముందు పాత రికార్డులు కొట్టుకుపోతున్నాయి. 'గదర్-2', 'జైలర్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల లైఫ్‌టైమ్ కలెక్షన్లను 'ధురంధర్' కేవలం నాలుగు రోజుల్లోనే దాటేయడం విశేషం. ఆదివారం ఒక్కరోజే భారత్‌లో రూ. 114 కోట్లు వసూలు చేయడం దీని జోరుకు నిదర్శనం. తాజా ట్రేడ్ నివేదికల ప్రకారం ఈ చిత్రం సోమవారం కూడా బాక్సాఫీస్ వద్ద తన పట్టు నిలుపుకుంది. సాక్‌నిల్క్ (ఝుఏఅఆశ్రీఎ) రిపోర్ట్ ప్రకారం పనిదినాల్లోనూ మంచి ఆక్యుపెన్సీతో నడుస్తుండటంతో, బుధవారానికల్లా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రణవీర్ సింగ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించింది. ఇదే ఊపు కొనసాగితే, భారతీయ సినిమా చరిత్రలో టాప్-5 చిత్రాల సరసన నిలవడం ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

## 'గోట్' వాయిదా ..'బ్యాండ్ మేళం' సహా పలు చిత్రాలు సందడికి సిద్ధం



ఉగాది కానుకగా విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్, ధురంధర్ 2 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విభిన్న ఫలితాలను అందుకున్నాయి. ఒకటి భారీ విజయాన్ని సాధిస్తే, మరొకటి ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మరికొన్ని సినిమాలు థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నాయి. అయితే ఈ రేసులో ఉండాల్సిన 'గోట్' సినిమా వాయిదా పడటం చర్చనీయాంశం అయింది. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించిన గోట్ చిత్రాన్ని దర్శకుడు వేదవ్యాస్ తెరకెక్కించగా, ఎమ్ చంద్రశేఖర్ నిర్మించారు. చాలా కాలంగా షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా, డైరెక్టర్ నరేష్ కుప్పిలి మరియు నిర్మాతల మధ్య ఏర్పడిన విభేదాల కారణంగా ఆలస్యమైంది. అన్ని అడ్డంకులను దాటుకుని మార్చి 26న విడుదలకు సిద్ధమైన ఈ చిత్రం, ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్ దశలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా వాయిదా పడింది. బెటర్ క్వాలిటీతో సినిమాను అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మేకర్స్ తెలిపారు. ఏప్రిల్ 6న ట్రైలర్ విడుదల చేసి, అదే రోజు కొత్త రిలీజ్ డేట్ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఇక బ్యాండ్ మేళం చిత్రం మాత్రం శ్రీరామనవమి సందర్భంగా మార్చి 26న థియేటర్లలోకి రానుంది. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన ఈ సినిమాను సతీశ్ జవ్వాజీ దర్శకత్వంలో కోన వెంకట్ నిర్మించారు. మెగాస్టార్ చిరంజీవి ట్రైలర్ లాంచ్ చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేయడం సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చింది. మరోవైపు సంగీత దర్శకుడు-నటుడు జీవీ ప్రకాశ్ కుమార్, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటించిన హ్యాపీ రాజ్ చిత్రం మార్చి 27న విడుదల కానుంది. మరియా రాజా ఎలాంచెళియన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో 'ప్రేమదేశం' ఫేమ్ అబ్బాస్ రీఎంట్రీ ఇవ్వడం విశేషం. ఇక ప్రియదర్శి, ద్రిషిక చందర్ జంటగా నటించిన సుయోధన చిత్రం సైకాలజికల్ థ్రిల్లర్‌గా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. మాధవ్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో సాయికుమార్, ప్రేమ కీలక పాత్రలు పోషించారు. అదేవిధంగా, తమిళ నటుడు కరుణాస్ కుమారుడు కెన్ కరుణాస్ దర్శకత్వంలో రూపొందిన 'యూత్' అనే తమిళ్ డబ్బింగ్ మూవీ మార్చి 26న తెలుగులో విడుదల కానుంది. దేవదర్శిని, సురాజ్ వెంజరమూడు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

## శ్రీలీలకు వరుస ఫ్లాపులు

?



టాలీవుడ్‌లో సెన్సేషనల్ డెబ్యూతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన శ్రీలీల, చాలా తక్కువ కాలంలోనే స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలు దక్కించుకుని బిజీ హీరోయిన్‌గా మారింది. తన డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో యూత్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ, ప్రస్తుతం కెరీర్‌లో కాస్త కఠిన దశను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది. 'భగవంత్ కేసరి' వంటి కొన్ని సినిమాలు మినహా, ఆమె నటించిన చాలా చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఈ నేపథ్యంలో, తాజాగా విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై ఆమె భారీ ఆశలు పెట్టుకుంది. ఇందులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించడం కూడా సినిమాకు హైప్‌ను తీసుకువచ్చింది. అయితే, సినిమా విడుదల తర్వాత పరిస్థితి ఆశించిన విధంగా లేకపోవడం గమనార్హం. విమర్శకుల నుంచి నెగిటివ్ టాక్ రావడంతో పాటు, బాక్సాఫీస్ వద్ద కూడా సినిమా ప్రదర్శన సంతృప్తికరంగా లేకపోవడం చిత్రబృందానికి నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ సినిమాలో శ్రీలీల పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం ప్రేక్షకులను నిరుత్సాహానికి గురిచేసింది. పవన్ కళ్యాణ్‌తో జోడీ విషయంలో సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. క్యారెక్టర్ డిజైన్ సరైన స్థాయిలో లేకపోవడం, పెర్ఫార్మెన్స్‌కు పెద్దగా స్కోప్ లేకపోవడం వంటి అంశాలు విమర్శలకు దారి తీస్తున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో వరుసగా అవకాశాలు అందుకున్న శ్రీలీల, ఇప్పుడు తన ఫామ్‌ను తిరిగి అందుకోవడానికి కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక, వరుస పరాజయాలు వచ్చినప్పటికీ, శ్రీలీల తన రెమ్యూనరేషన్ తగ్గించలేదన్న వార్తలు కూడా పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. దీనితో పలువురు నిర్మాతలు ఇతర హీరోయిన్లను ఎంపిక చేసుకునే దిశగా మొగ్గు చూపుతున్నారని సమాచారం. ప్రస్తుతం ఆమె చేతిలో పెద్దగా క్రేజీ ప్రాజెక్టులు లేకపోవడం కూడా ఆమె కెరీర్‌పై ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితుల్లో, శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి సారించినట్లు టాక్ వినిపిస్తోంది. కొత్త అవకాశాల కోసం హిందీ చిత్రసీమలో ప్రయత్నాలు ప్రారంభించిందని సమాచారం. టాలీవుడ్‌లో తిరిగి తన స్థానాన్ని సంపాదించుకోవడానికి ఆమె ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

## పెద్దితో చిందేయనుందా?



మృణాల్ ఠాకూర్ తెలుగులో మూడు సినిమాలు చేస్తే, వాటిలో రెండు విజయాలను అందుకున్నాయి. త్వరలో ఆమె 'డెకాయిట్' సినిమాతో మరోసారి తెలుగుప్రేక్షకుల్ని పలకరించనున్నది. రిలీజ్‌కు ముందే ఈ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అయింది. ఇందులో మృణాల్ పాత్ర కూడా సామాన్యంగా ఉండదట. బలమైన భావోద్వేగాలతో ఆమె పాత్రను తీర్చిదిద్దారట దర్శకుడు షానియల్ డియో. ఈ పాత్రతో ఆమె కెరీర్ మలుపు తిరగడం ఖాయమని ఇన్‌సైడ్ టాక్. ఇక బన్నీ, అట్లీ సినిమాల్లోనూ మృణాల్ నటిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజా సమాచారం ప్రకారం రామ్‌చరణ్ 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట మృణాల్ ఠాకూర్. ఈ పాటలో జాన్వీ కపూర్ కూడా భాగం కానున్నదట. సినిమాకే ఈ పాట హైలైట్ అట. దీనిపై అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.

## సుస్వరాల అరెరే.. అరెరే..



నటి, గాయని దియా అందించిన మ్యూజిక్ వీడియో ఆల్బమ్ 'అరెరే.. అరెరే..'. బటర్‌ఫ్లై మ్యూజిక్ బ్యానర్‌పై రూపొందిన ఈ మ్యూజిక్ వీడియో విడుదల వేడుక ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. దర్శకుల సంఘం అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య, హీరో పూరి ఆకాష్, సమీర్, సాగర్, రఘు కుంచె, శివారెడ్డి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి మేకర్స్‌కి శుభాకాంక్షలు అందించారు. మా టీమ్ సమిష్టి కృషి వల్లే ఈ ఆల్బమ్ ఇంతబాగా వచ్చిందని, ప్రేక్షకుల ప్రేమ, ఆదరణ ఈ ఆల్బమ్‌కి ఉంటాయని నమ్ముతున్నామని నటి, గాయని దియా నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత నూతన్ చెకురి, దర్శకుడు క్రాంతివర్మ, సంగీత దర్శకుడు శరవణ వాసుదేవన్ కూడా మాట్లాడారు. త్వరలో విడుదల కానున్న ఈ మ్యూజిక్ వీడియోకు కెమెరా: చందు ఏజే.

## అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాటజీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.



PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154